www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం, 18 మే 2024 పేజీలు : 4

## మే 24 నుంచి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు..

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- 16 సెంటర్ లలో 5510 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు



**పెద్దపల్లి, ప్రతినిది అక్షరం న్యూస్:** జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 3 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ మిగతా2 లో..

# తూకాల్లో మోసాలు..!

- లబ్ధిదారుల నుంచి బియ్యం కట్టింగ్..?
- సమయపాలన పాటించని రేషన్ డీలర్లు
- ప్రజా పంపిణీ వ్యవస్థపై పర్యవేక్షణ కరువు
- పట్టించుకోని రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు
- 25 షాపులకు 13352 రేషన్ కార్డులు



ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ షాపుల ద్వారా ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇదే అదునుగా భావించిన కొంతమంది అక్రమ వ్యాపారులు రేషన్ బియ్యాన్ని యధేచ్ఛగా పక్కదారి పట్టిస్తున్నారు. భీమదేవరపల్లి మండలంలోని కొందరు రేషన్ డీలర్లు, లబ్ధిదారులకు బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ డీలర్ల దందా కు అడ్డు, అదుపు లేకుండా పోతుందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రెవిన్యూ అధికారులు కానీ పౌరసరఫరాల శాఖ అధికారులు కానీ ఏనాడు రేషన్ షాపులు తనిఖీ చేసిన దాఖలాలు లేవు. వేలిముద్రలు వేసి బియ్యం తీసుకోవాల్సిన వినియోగదారులు ఇంటికి తీసుకెళ్లకుండా అక్కడే డీలర్ కు వేలిముద్ర వేసి కొంతమంది లబ్ధిదారులు డబ్బులు తీసుకొని విక్రయిస్తూ నయా దందాకు శ్రీకారం చుట్టారు. డీలర్లు ప్రతిరోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు బియ్యం అమ్మాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్న ఏ ఒక్క రేషన్ షాప్ డీలర్ కూడా సమయపాలన పాటించిన దాఖలాలు లేవు. ప్రతి నెలలో అధికారులు సూచించిన సమయాల్లో 15 నుంచి 20 రోజుల పాటు బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్న, కొంతమంది వారం రోజులపాటు మాత్రమే బియ్యం పంపిణీ చేస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. బియ్యం దందా చేసేవారు ఎక్కడెక్కడ ఉంటారు, అధికారులకు తెలిసిన పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హనుమకొండ/భీమదేవరపల్లి/ (అక్షరం న్యూస్)

2లో..

# పారదర్శకంగా విత్తనాల విక్రయం చేపట్టాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలి
- బీటీ 3 ప్రతి రకం విత్తనాలు చట్టబద్ధత లేదు, వీటిని విక్రయించడం నిషేధం నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు చేపడతాం
- నకిలీ విత్తనాల అరికట్టేందుకు జిల్లా స్థాయి టాస్క్ఫోర్స్ కమిటీ ఏర్పాటు
- ప్రతి వారం స్టాక్ వివరాలు పరిశీలిస్తూ కొరత రాకుండా చర్యలు
- విత్తన, ఎరువుల డీలర్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** జిల్లాలో పారదర్శకంగా విత్తనాల విక్రయం ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత విత్తన, ఎరువుల డీలర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే వానాకాలం విత్తన విక్రయ ప్రక్రియ, నకిలీ విత్తనాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లాలోని విత్తన డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిగతా2 లో..



# దరఖాస్తు చేసుకోండి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాలకు జూన్ 7 వరకు గడువు
- లాటరీ పద్ధతిన, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు

2లో

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** జూన్ 7 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్( రెసిడెన్షియల్ %ఒ% నాన్ రెసిడెన్షియల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో (70) సీట్లు, 5వ, తరగతి ( రెసిడెన్షియల్) లో (73) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 7 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లాటరీ పద్ధతిన, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.



## అమ్మాయిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు

# తోడ్పాటు అందించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి**
**- ఒక అమ్మాయిని చదివించడం వల్ల ఒక కుటుంబం బాగుపడుతుంది**
**- ఇంటిలో అన్ని అంశాలలో సైతం ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలి**
**- ఎన్టిపిసి కాకతీయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి మే -17 అక్షరం న్యూస్: అమ్మాయిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్.టి.పి.సి లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఎన్టిపిసి సంస్థ రామగుండంలో ప్లాంట్ ఏర్పాటుచేయడానికి భూ సేకరణ అంశంలో తన నాన్న గారు సైతం విధులు నిర్వహించారని తెలుపుతూ ఎన్టిపిసి సంస్థతో తనకు ఉన్న అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అభివృద్ధి కొలమానాలలో ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం చేరడం కీలకంగా భావిస్తారని, దీన్ని నిజం చేయడంలో ఎన్టిపిసి సంస్థ, ఉద్యోగులు, సిబ్బంది చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. అమ్మాయిల సాధికారత కోసం కృషి చేయడం వల్ల సమాజం గొప్ప మార్పులు వచ్చి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఒక కుటుంబంలో ఒక అమ్మాయిని గొప్ప చదువులు చదివించడం వల్ల ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. తమ కుటుంబంలో అమ్మమ్మ ఆ కాలంలో చిన్నతనంలో చదువు ప్రాముఖ్యత గుర్తించి లా కోర్సు పూర్తి చేసిందని, మా అమ్మ చదివించిందని, ఆమె కారణంగా మా కుటుంబమంతా బాగుపడిందని అన్నారు. మన దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు వృద్ధిలోకి రావాలని, మన సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు బయటకు రాకుండా, వర్క్ ఫోర్స్ లో భాగం కాకుండా మనం అభివృద్ధి చెందడం సాధ్యం కాదని కలెక్టర్ పేర్కొన్నారు.

మనం సాధికారత సాధించాలంటే ముందుగా ఆర్థిక సాధికారత సాధించాలని, మన ఇంటి వద్ద ఉన్న పిల్లలకు లింగ భేదం లేకుండా ఆర్థికపరమైన అంశాలను చిన్న తనం నుంచే నేర్పాలని, బ్యాంకు లావాదేవీలు, పెట్టుబడులు తదితర అంశాలపై అమ్మాయిలకు సైతం అవగాహన కల్పించాలని, మనం బ్యాంకు వెళ్లేటప్పుడు మన ఇంటి అమ్మాయిలను తప్పనిసరిగా మనతో పాటు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో మనం అన్ని అంశాలలో అబ్బాయి లను, అమ్మాయిలను ఒకే రీతిలో చూడటం ప్రారంభించాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, మగవారితో సమానంగా వారికి క్రీడలు, సైన్యం, మొదలగు రంగాలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

మన ఇంటిలో ఆహారపు అలవాట్లలో సైతం ఎటువంటి భేదం చూపించవద్దని కలెక్టర్ సూచించారు. విద్య, ఆహారం, ఆర్థిక అంశాలలో మహిళలను సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ,లి గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ (జెమ్) వర్క్ షాప్ ను 2018 లో సిఎండి ఎన్టిపిసి దివ్యాంచల్ లో ప్రారంభించారని, దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 7400 మంది బాలికలకు జెమ్ కార్యక్రమం క్రింద శిక్షణ అందించామని అన్నారు.

2019 లో రామగుండం ఎన్టిపిసి మొదటి సారి జెమ్ వర్క్ షాప్ నిర్వహించిందని తెలిపారు. జెమ్ కార్యక్రమం క్రింద యువ బాలికలు తమ లక్ష్యాలను చేరుకునేలా ఎన్టిపిసి సహకారం అందిస్తుందని, రామగుండంలో దాదాపు 360 బాలికలు జెమ్ కార్యక్రమం క్రింద శిక్షణ పోందారని, ప్రస్తుత సంవత్సరం 120 మంది ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలను ఎంపిక చేసి వారికి యోగా, ఇంగ్లీష్, మ్యాథ్స్, కరాటే మొదలగు శిక్షణ అందించామని అన్నారు. అనంతరం జెమ్ కార్యక్రమంలో శిక్షణ పొందిన బాలికలకు మెమెంటో, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు కార్యక్రమంలో బాలికలు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రూమ్ నెం. 232 లో లభిస్తుందని, దరఖాస్తులను తగు దృవీకరణ పత్రాలతో కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డ్, జనన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ పత్రాలతో జూన్ 7 సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయం లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 11న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతుందని, 2018 జూన్ 1వ తేది నుండి 2019 మే 31 తేది మధ్య జన్మించినవారు వారు మాత్రమే అర్హులు అని, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, పెద్దపల్లి నందు ఫోన్ నెంబర్ 9010136407, 9908261045 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మే 24 నుంచి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు....

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూలి పెద్దపల్లి జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 3196 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2314 మొత్తం 5510 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, డీఈ టిఎస్ఎన్పిడిసిఎల్ రవి, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## తూకాల్లో మోసాలు..!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నిబంధనలకు తుంగలో తొక్కే రేషన్ డీలర్లపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**మండలంలో 25 దుకాణాలు..13352 రేషన్ కార్డులు**

భీమదేవరపల్లి మండలంలో 25 రేషన్ షాపులు,13352 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి 2,58,167 క్వింటాల బియ్యం ప్రతినెల సరఫరా అవుతున్నాయి. లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇచ్చే క్రమంలో డీలర్లు దర్జాగా తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. కొందరు డీలర్లు ప్రతినెల ఒక్కో లబ్ధిదారునికి 6 కేజీల చొప్పున ఇవ్వాల్సిన బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదన్న ఆరోపణలున్నాయి. గోదాం లో స్టాక్ బోర్డు నుంచి తక్కువగా వస్తున్నాయని, కుంటి సాకులు చెబుతూ ఒక్కో రేషన్ కార్డు పై తూకం వేసిన తర్వాత గన్ని బ్యాగుల పేరుతో అర కేజీ నుంచి కేజీ వరకు తక్కువ తూకం వేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఇదంతా అధికారులకు తెలిసిన వారు చర్యలు తీసుకోకపోవడంతో రేషన్ డీలర్లు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

## పారదర్శకంగా విత్తనాల విక్రయం చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)



ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి విత్తనాల లేబుల్స్, కలర్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలు అమ్మాలని, గ్రామంలో విత్తనాలు విక్రయిస్తే నేరమని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గడువు ముగిసిన విత్తనాల బ్యాగులను పూర్తి స్థాయిలో స్టాక్ నుంచి తొలగించాలని, తనిఖీల సమయంలో గడువు ముగిసిన విత్తన బ్యాగులు విక్రయిస్తున్నట్లు దొరికితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిరిగిన విత్తనాల బ్యాగులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించవద్దని కలెక్టర్ తెలిపారు. సబ్సిడీ ఉన్న విత్తనాలు అర్హులైన వారికి మాత్రమే విక్రయించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాల స్టోరేజ్ వద్ద నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, విత్తనాల స్టోరేజి వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. లైసెన్స్ లేని డీలర్లు విత్తనాలు విక్రయించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విత్తన షాపు విక్రయదారులు రిజిస్టర్ మెయింటెన్ చేయాలని , వారి లైసెన్స్ రెన్యువల్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. విత్తన షాపులో అందుబాటులో ఉన్న విత్తనాల స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డ్ పై నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని కలెక్టర్ ఆదేశించారు.నకిలీ విత్తనాలను అరికట్టడానికి జిల్లా స్థాయిలో పోలీసు, వ్యవసాయ , విత్తన ధ్రువీకరణ సంస్థల అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అనుమతించిన కంపెనీ విత్తనాలను ప్యాకెట్లలో మాత్రమే విక్రయించాలని, ఎలాంటి కల్తీకి పాల్పడటానికి అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పాస్ యంత్రాల ద్వారా మాత్రమే రైతులకు ఎరువులు విత్తనాలను అమ్మాలని, క్షేత్రస్థాయిలో అంతర్జాలం సమస్యలను పరిష్కరించి తప్పనిసరిగా ఈ పాస్ యంత్రాలు వినియోగించాలని డీలర్లకు కలెక్టర్ ఆదేశించారు.మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో ఎరువులు విత్తనాల షాప్ ల పై జాయింట్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బీటి 3 ప్రత్తి రకాల విత్తనాలకు చట్ట బద్ధత లేదని దీని వలన పర్యావరణం, మానవాళి జీవన శైలికి హాని చేకూరుతుందని, కావున ఎవరైనా ఈ విత్తనాలను విక్రయిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల వళ్ళ పంట నష్టం గురించి రైతుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు.పెద్దపల్లి లిఏసిపి మాట్లాడుతూ,లి నాణ్యమైన పంటలను పండించడానికి డీలర్ల పాత్ర ఎంతో ముఖ్యమని , చట్టాలకు భయపడే కాదు రైతుల విషయం లో తప్పు చేస్తే మనస్సాక్షి కూడా హెచ్చరిస్తుందని అన్నారు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీతో పాటు మండల స్థాయిలో స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయనున్నట్టు తెలియచేసారు. ఈ సమావేశంలో ఏసిపి కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డి.ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల,డీలర్ లు, వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత ప్రతి ఒక్కరి భాధ్యత





**- సేరు సంధ్య**

**పెద్దపల్లి టౌన్ మే 17 అక్షరం న్యూస్ :** మహిళా సాధికారత సమక్షంలో వివేకానంద ఇన్స్టిట్యూషన్ ఆఫ్ కంప్యూటర్స్ కోచింగ్ సెంటర్ లోనీ విద్యార్థులకు మహిళా సాధికారత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిట్రసి సేరు సంధ్య హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరికిఅవగాహన కలిగి ఉండాలని అన్నారు మహిళ సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యతని అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని తెలిపారు మహిళా చట్టాలు అదేవిధంగా మహిళల పైన జరుగుతున్న అన్యాయాలు బాలికల చదువు మహిళా సాధికారిత పెంపొందించే అంశంపై ఆమె మహిళలకు వివరించారు ఆర్థిక అక్షరాస్యతోనే చైతన్యం కలుగుతుందని వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ బడ్జెట్ పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకొనీ సమర్థవంతంగా ఉపయోగించుకోవలని సూచించారు ఈకార్యక్రమంలో కేంద్ర మరియు వివిధ రకాల లోన్స్ అగ్రికల్చర్ లోన్స్ గురించి తెలియజేస్తూ వివరించడం జరిగింది అదేవిధంగా బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది సఖి సేవలు అంగన్వాడి సేవలు చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ సీనియర్ సిటిజన్స్ గురించి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బాగంగా వ్యవస్థాపకులు శ్రీ గన్నబోయిన నరసింహం ట్రేట్కనర్ పులి శ్రీకాంత్ ల్యాబ్ ఇన్చార్జి పి.వెన్నెల మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**-మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యం**
**-జిల్లాలో 2.32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు**
**-రూ.444.74 కోట్ల ధాన్యం కొనుగోలు**
**-రైతుల ఖాతాల్లోకి రూ.372.23 కోట్లు**
**-వారం రోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ**
**-కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు**
**-జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్**



పెద్దపల్లి ప్రతినిధి మే 17 అక్షరం న్యూస్: పెద్దపల్లి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద ఏలాంటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా పౌరసరఫరాల శాఖ డిఎం ముప్పిడి శ్రీకాంత్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ డిఎం వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అక్షరం ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో 61, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 217 చొప్పున మొత్తం 311 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

### 311 కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు

ఇప్పటివరకు 311 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, ఇప్పటికే 40 కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ముగిసిపోయినట్టు, మరో 269 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్టు ఆయన వివరించారు. జిల్లాలో ఈ రబీ సీజన్లో మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లా మేనేజర్ పేర్కొన్నారు.

క్వింటాల్ ఏ గ్రేడ్ రకం వరి ధాన్యానికి 2203 రూపాయలు, కామన్ రకం వరి ధాన్యానికి 2113 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని ఆయన తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో 71.66 లక్షల గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని, అలాగే 90.09లక్షల గన్ని బ్యాగులు గోదాంలో సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు కోసం 133 మిల్లులను ఎంపిక చేసినట్టు ఆయన వివరించారు.

ఇప్పటి వరకు జిల్లాలో 31781 మంది రైతుల నుండి 444.74 కోట్ల రూపాయల విలువైన 2,32,281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యానికి సంబంధించి ఇప్పటివరకు 372.25 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వివరించారు.

### కేంద్రాల్లో సమస్యలు లేకుండా చర్యలు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని కొనుగోలు చేసిన వెంటనే వారికి సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో పొందుపరచడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన దానికి సంబంధించి 87 శాతం రైతులకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో పొందుపరచడం జరిగిందనీ, 73% రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఎదురైనా రైతులు తమకు నేరుగా సంప్రదిస్తే అప్పటికప్పుడు పరిష్కారం తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులకు సహకరించాలని, ఆరబెట్టిన వరి ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని ఆయన కోరారు.

## మత్స్యకారుల పథకాలపై అవగాహన సదస్సు



**ఖమ్మం/వైరా మే 17 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో మత్స్యశాఖ, మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రహీం మాట్లాడుతూ మత్స్యకారుల పిల్లలు ఏ రంగంలోనూ తక్కువ కాదు మొన్న ఇంటర్ ఫలితాల్లో కూడా మన మత్స్యకారుడి బిడ్డ అత్యధిక మార్కులు సాధించింది. మత్స్యకారుల కుటుంబంలో నుండి మన పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలనీ ప్రతి ఒక్క మత్స్యకారుడు తమ యొక్క సభ్యత్వాలను ఆన్లైన్లో నమోదు చేసుకొని, మత్స్యకారులకు వర్తించే బీమా,పథకాలు అన్నిటికీ ఇది ఎంతగానో అండగా ఉంటుందని తెలియజేశారు. వైరా చెరువులో చాపలు వేటకు అతి తొందరలోనే దిగుదామని నీళ్లు తక్కువగా ఉన్నందున వేటకు వెళ్లడం కుదరదు. అందుకు గాను జూన్ మొదటి వారంలో చేపల వేటకు దిగుటకు అందరూ సిద్ధంగా ఉండాలని సంఘ సభ్యులందరికీ సూచించారు. మత్స్యకారులు అందరూ ఆనందించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు రహీం, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తపోటు నివారణ దినోత్సవం



**ఖమ్మం/ తల్లాడ మే 17 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు ప్రపంచ రక్తపోటు నివారణ దినోత్సవ సందర్భంగా ఆరోగ్య విద్య చేయడం జరుగుతుంది. ప్రజలందరూతరచుగా బిపి పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలియజేశారు. రక్తపోటు ఉన్న వారిలో తలనొప్పి ,వాంతులు, చాతిలో నొప్పిగా ఉండటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండటం,కళ్ళు మసకబారటం ,ఆందోళనగా ఉండటం ,చెవులలో శబ్దం రావడం మొదలైన లక్షణాలు ఉంటాయని ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే స్థానిక వైద్యుల్ని సంప్రదించాలని తెలియజేశారు. ఈ రక్తపోటుకి గురికాకుండా ఉండాలంటే ప్రజలందరూ ఉప్పు కారం తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు ,మసాలా దినుసులు, నిల్వ ఉన్న పచ్చడలు ,ధూమపానం, మద్యపానం ఎక్కువ నూనె ఉన్న ఆహా ఆహార పదార్థాలు మరియు బేకరీ ఫుడ్స్ ,కూల్ డ్రింక్స్ మొదలైన వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. రక్తపోటు ఉన్నవారు నిత్యం వ్యాయామం చేస్తూ వైద్యుల సలహాల మేరకు క్రమం తప్పకుండా మందులు మింగినట్లయితే ప్రాణాపాయం నుండి కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పెద్ద పుల్లయ్య ,మేరమ్మ ,వసంతకుమారి, భద్రమ్మ కళావతి ,కుమారి, రాజశ్రీ అమ్ముతురాజు, సంజయ్ ,కృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి...



**ఖమ్మం/ వైరా మే 17 (అక్షరంన్యూస్):** వరంగల్ -నల్గొండ -ఖమ్మం ఈనెల 27వ తేదీన జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఏనుగు లో రాకేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్య లో రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట కృష్ణ అర్జున్ రావు గ్రాడ్యుయేట్స్ ఓటర్లను కోరారు. వైరా కేంద్రం లోనీ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ నికేతన్ విద్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ శాసన సభ్యులు మదన్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.